
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
బుధవారం, ఆగస్టు 14, 2024
డిజిటల్



# ఏపీలో తెలంగాణ ఉద్యోగుల రిలీవ్

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం మంగళవారం రిలీవ్ చేసింది. కాంగ్రెస్ సర్కార్ చేసిన అభ్యర్ధన మేరకు వారిని తెలంగాణకు రిలీవ్ చేస్తూ ఏపీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన ఉద్యోగులను తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపుతున్నట్లు వివరించింది. కాగా ఇందులో 122 మంది తెలంగాణ స్థానికత కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం వేర్వేరు విభాగాల్లో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేసే ముందు వారి నుంచి అంగీకారం తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణకు రిలీవ్ అవుతున్న ఉద్యోగులు తమ కేడర్‌లోని చివరి ర్యాంక్‌లో మాత్రమే చేరుతారని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# డీఎస్సీ పరీక్ష ప్రాథమిక కీ విడుదల



తెలంగాణ ప్రభ , హైదరాబాద్ : రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ప్రాథమిక కీ విడుదలయింది.స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్, సెకెండరీ గ్రేడ్ టీచర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు సంబంధించి వేర్వేరుగా కీ, రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు తమ అధికారిక వెబ్ సైట్ లో  అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు కీపై అభ్యంతరాలను ఈనెల 20వరకు తెలపవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు.

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్:99854 44342



## వేణుస్వామికి షాక్

**తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు!**

**తెలంగాణ, హైదరాబాద్ :** ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ మహిళా కమిషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ విడిపోతారంటూ చేసిన వ్యాఖ్యలపై నోటీసులు ఇచ్చింది. మరో వైపు వేణుస్వామికి మద్దతుగా ఆయన భార్య వీణా వాణి వీడియో విడుదల చేసింది. మీడియాపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల నాగచైతన్య, శోభిత ధూళిపాళ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వేణుస్వామి జాతకాలను విశ్లేషణ చేస్తూ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. 2027లో ఇద్దరు విడిపోతారంటూ వ్యాఖ్యానించారు. గతంలో సమంత, నాగ చైతన్య జంట సైతం విడిపోతారంటూ బయటపెట్టారు. ఆ తర్వాత పలు విషయాలపై జాతకాలు చెప్పినా ఏ ఒక్కటి జరుగలేదు.

ఇదిలా ఉండగా.. వేణుస్వామిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. గతంలో సినిమాల విడుదల, రాజకీయాలు ఇలాంటి వ్యాఖ్యలు చేసి అబాసుపాలైనా ఆయనకు బుద్ధి రాలేదని.. వ్యక్తిగత విషయాలపై నలుగురిలో మాట్లాడకూడదనే జ్ఞానం లేకుండా వేణుస్వామి వాళ్లు విడిపోతారంటూ వ్యాఖ్యానిస్తున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద వేణుస్వామిని పిలిపించి వివరణ కోరుతామని పేర్కొన్నారు. టెలికాస్ట్ చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## బీఎస్ఎన్ఎల్ డీజీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** కరీంనగర్ బీఎస్ఎన్ఎల్ డీజీఎం బాధ్యతలు పొన్నం అజయ్‌కుమార్‌ను బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పని రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం కలిశారు. బీఎస్ఎన్ఎల్ లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను డీజీఎం హామీ ఇచ్చినట్లు పని రాజారావు తెలిపారు.



# మెరుగైన పారదర్శకమైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి
- డెంగ్యూ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పీఎస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సిరిసిల్ల పట్టణం పీఎస్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా చేశారు. ఔట్ పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతిరోజూ ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు..? ఎలా వైద్యం అందిస్తారు? ఎన్ని శాంపిల్స్ ను టీ హబ్ కు పంపిస్తారు అనే వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి.. ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎం లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు. క్రమం తప్పకుండా ఏఎన్సీ చెకప్ లు చేయాలని ఆదేశించారు. తనిఖీలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, సిబ్బంది ఉన్నారు.

## 'శ్రీ స్టార్ యునిసెక్స్' సెలూన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జీడిమెట్ల డివిజన్ వెంకటేష్ నాయి ఆధ్వర్యంలో 'శ్రీ స్టార్ యునిసెక్స్ సెలూన్'ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ మాట్లాడుతూ నేటి రోజులలో కేశాలంకరణకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని వినియోగదారులకు అన్ని రకాల సేవలను అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, బలరాం, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నదీమ్ రాయ్, వెంకటేష్ నాయి, వీఎస్ఆర్ వెంకటేష్, స్వాతి, పాల్గొన్నారు.





## గురుకుల పాఠశాలలో ఏసీబీ ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంగళవారం ఉదయం ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాల రికార్డులతో పాటు వంట గదులు ఫుడ్ ఐటమ్స్ తనకి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీలలో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఉన్నత అధికారులు ఆదేశం మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. గత లోన్ గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు, ఫుడ్ మెనూ సరిగ్గా పాటించడం లేదనే ఆరోపణ రావడం గమనార్హం.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ని 34వ వార్డు బి వై నగర్ లో ఇటీవల ఆడెపు శంకరయ్య మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ పరామర్శించారు. కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటామని దార్ల కీర్తన సందీప్ అన్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# విజయోత్సవ ర్యాలీకి మాదిగ జర్నలిస్టులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఢిల్లీ నుండి మంగళవారం హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా సికింద్రాబాద్ నుండి బషీర్ బాగ్ వరకు జరిగిన మాదిగ విజయోత్సవ ర్యాలీకి ఎంజెఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పండి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ లు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎంజెఎఫ్ జాతీయ నాయకులు ముక్కేర్ల లాలయ్య, డప్పు రామస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు మాదిగ,ఎంఆర్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము. చిన్నా మాదిగ, మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సి రిజర్వేషన్ ల వర్గీకరణ సాధించిన ఘనత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ది అని అన్నాడు. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ నాటి పాలకులను ఒప్పించి ఎమ్మార్పీఎస్ సమాజంలో సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన ప్రజలకు రిజర్వేషన్ లు అనే ప్రత్యేక హక్కులు సాధిస్తే అభినవ అంబేద్కర్



అయిన మంద కృష్ణ మాదిగ ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సి రిజర్వేషన్ ఫలాలు జనాభా దామాష ప్రకారం అన్ని కులాలకు అందనున్నాయని అన్నారు.ఒకనాడు కులం పేరు చెప్పుకోవడానికి ఆత్మ న్యూనత భావంతో వున్న అణగారిన కులాల్లో ఆత్మ గౌరవం నింపిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తొండ వెంకట్, సురికొంటి శ్రావణ్ ,పండి నరేష్,దీపు, ముత్యపాగ శ్రీశైలం, అనిల్, ఎమ్మార్పీఎస్ నేతలు బూరు రవి, ఎ. ఎస్తేర్ రాణి, యాకుబ్ , జలగం చంద్రయ్య, ఇంద్రాల లక్ష్మీ, జిన్నపాక చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట
# మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు అప్పగించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్లారెడ్డి, కోడం రమణ, గురజాల శ్రీధర్, గణేష్ నరసయ్య, యశోద రెడ్డి పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు మంద సుదర్శన్



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు మంద సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కార్మిక భవన్ లో జరిగిన రైతు సంఘం సమావేశానికి హాజరైన సుదర్శన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలు నాయకులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తీపి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోనేటి పరుశురాం, కార్యదర్శిగా జంగం అంజయ్య, సహాయ కార్యదర్శిగా రేగటి కనకయ్య, కోశాధికారిగా దయ్యాల రామకృష్ణ, ఎన్నికయ్యారు.



# రూ.8 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్

**తెలంగాణ ప్రభ, (రంగారెడ్డి) :** రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంవీ భూపాల్ రెడ్డి రూ.8 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు. జాయింట్ కలెక్టర్ ఎంవీ భూపాల్ రెడ్డితో పాటు సీనియర్ అసిస్టెంట్ వై.మదన్ మోహన్ రెడ్డిని లంచం వ్యవహారంలో వల పన్ని, అరెస్ట్ చేసినట్టు ఏసీబీ డైరెక్టర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ధరణి పోర్టల్ లోని నిషేధిత భూముల జాబితా నుంచి 14 కుంటల భూమిని తొలగించడానికి వారు రూ.8 లక్షల లంచం తీసుకుంటుండగా... ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో దాడి చేసి జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డిని, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరూ పట్టుబడకుండా లంచం తీసుకోవడానికి అనేక జాగ్రత్తలు తీసుకున్నారని, కానీ వారి ఎత్తుగడలను తాము చిత్తు చేశామని ఏసీబీ డైరెక్టర్ సీవీ ఆనంద్ తెలిపారు.

# ట్రైనీ వైద్య విద్యార్థిని హత్య
## ప్రభుత్వం, పోలీసులకు ఎన్ హెచ్ ఆర్ సీ నోటీసులు

**తెలంగాణ ప్రభ, న్యూ ఢిల్లీ:** ట్రైనీ వైద్య విద్యార్థిని హత్య కేసులో ఎన్‌హెచ్‌ఆర్‌సీ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులకు నోటీసులు జారీ చేసింది. వైద్యురాలి అత్యాచారం, హత్య కేసులో ఎండు వారా ల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం ఈ నోటీసులు జారీ చేసింది. ఎన్ హెచ్ ఆర్ సీ ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. కేసును మీడియాలోని వచ్చిన కథనాలను ఆధారంగా చేసుకున్నామని నోటీసుల్లో పేర్కొంది. కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్య విద్యార్థిని శవమై కనిపించడంలో ఎవరెవరి హస్తం ఉంది, విచారణలో ప్రభుత్వం, పోలీసులు సాధించిన పురోగతి ఏమిటని ప్రశ్నించింది. నివేదికలో దోషులపై తీసుకున్న చర్యలు, మరణించిన వైద్య విద్యార్థినీ కుటుంబీకులకు నష్టపరిహారం చెల్లింపు విషయాలను కూడా పొందుపర్చాలని స్పష్టం చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ అన్ని విషయాలను తెలుసుకోవాలనుకుంటోందని స్పష్టం చేసింది.

National Human Rights Commission

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ



## ఇండియన్ పాపులర్ సెలబ్రిటీ లిస్ట్‌లో

# శోభిత ధూళిపాళ

ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ ఎక్కువ ప్రజాదరణ పొందిన భారతీయ నటీనటుల జాబితాను తాజాగా విడుదల చేసింది. ఇందులో నటి శోభిత ధూళిపాళ టాప్ 2లో స్థానం సొంతం చేసుకున్నారు. ఈ లిస్ట్‌లో టాప్1లో నటి శార్వరీ ఉన్నారు. ఇండియన్ మూవీ డేటాబేస్ తాజాగా ఈ వారం పాపులర్ ఇండియన్ సెలబ్రిటీల లిస్ట్‌ను విడుదల చేసింది. అందులో నటి శోభిత పలువురు స్టార్‌లను వెనక్కి నెట్టి రెండో స్థానంలో నిలిచారు. ఇటీవల నాగ చైతన్యతో ఆమె ఎంగేజ్‌మెంట్ జరిగిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె పేరు ఒక్కసారిగా వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎంతోమంది నెటిజన్లు ఆమె గురించి గూగుల్ చేశారు. దీంతో ఆమె ఈవారం ఇండియన్ పాపులర్ సెలబ్రిటీగా నిలిచారు. శోభిత తర్వాత స్థానంలో బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ ఉన్నారు. నాలుగులో కాజోల్.. ఐదులో జాన్వీ కపూర్ నిలిచారు. టాలీవుడ్ హీరో నాగ చైతన్యతో నిశ్చితార్థం జరిగిన ఫొటోలను శోభిత షేర్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. 'మన పరిచయం ఎలా మొదలైనా? ప్రేమలో మన హృదయాలు కలిసిపోయాయి' అని రాసుకొచ్చారు. దీన్ని నాగ చైతన్య రీ పోస్ట్ చేశారు. ప్రస్తుతం శోభిత టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. 'మంకీ మ్యాన్'తో అక్కడి ప్రేక్షకులను పలకరించారు. దేవ్ పటేల్ స్వీయ దర్శకత్వంలో ఇది తెరకెక్కి మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

